విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 16, నవంబర్ 2022

అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను గుర్తించి నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణ,మండల పరిధిలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నా రెవెన్యూ అధికారులు,ప్రజాప్రతినిధులు పట్టించకపోవడంతో భూ కబ్జాదారులు వాటిని ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తూ ప్లాట్లుగా అమ్ముకుంటున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కోనేటి రంగారావు కమిటీ సిఫార్సులను నవరత్నాల్లో చేర్చి అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ భూములలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కే. ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఏ. సుబ్బరాయుడు, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి. డి.శ్రీనివాసులు, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జి.సోమన్న, ఏఐటియుసి పట్టణ అధ్యక్షుడు భూమని శ్రీనివాసులు తెలిపారు. పట్టణ, మండల పరిధిలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను సిపిఐ ప్రతినిధి బృందం పరిశీలించడం జరిగింది. నంద్యాల నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలు వేలాది మంది ఉన్నారని నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర రెడ్డి కుందునది పరిహారక ప్రాంతమైన ప్రభుత్వ భూముల్లో కేటాయించిన జగనన్న కాలనీ తన అనుచర వర్గానికి మాత్రమే ఇవ్వడం జరిగిందని, గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన టిడ్కో గృహాలను ప్రజలకు ఇస్తున్నామన్న ప్రచారం తప్ప నిజమైన లబ్ధిదారులకు ఇంతవరకు ఇవ్వడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. నంద్యాల పట్టణ, మండల పరిధిలో బాలాజీ

కాంప్లెక్స్,పద్మావతి నగర్, చాపిరేవుల, ఉడుమాల్పురం పరిధిలో పదుల సంఖ్యలో ఎకరాల ప్రభుత్వ భూములను సిపిఐ పార్టీ గుర్తించి సర్వే నెంబర్లతో సహా రెవెన్యూ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలియజేసినా వారు నిమ్మకు నిరేత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ రెవెన్యూ అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ప్రభుత్వ భూములను గుర్తించి అరులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలుగా ఇచ్చి జగనన్న కాలనీలాగా ఏర్పాటు చేయాలని లేనిపక్షంలో సిపిఐ,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గుర్తించిన ప్రభుత్వ భూములలో ఎర్రజెండాలు పాతి నిరుపేదల ప్రజలకు నివాస గృహాలుగా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

నీటి కోసం విద్యార్థుల అవస్థలు,పొంచి ఉన్న ప్రమాదం

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా : గుక్కెడు నీటి కోసం ప్రమాదకరమైన పాట్లు పడుతున్నారు విద్యార్థులు. జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో తాగునీటి ట్యాంకు ఉన్నది. ట్యాంకుకు నీళ్లు సరఫరా చేసే విద్యుత్ మోటారు రెండు రోజుల నుండి పనిచేయకపోవడంతో మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత పాఠశాల ఎదురుగా నూతనంగా నిర్మించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గరికి నీటి కోసం ప్రమాదకరమని తెలిసినా విద్యుత్ మోటారు తీగలు ప్రక్కన ఉన్న గచ్చు దగ్గరికి వెళ్లి నీటిని ప్లేట్లు ద్వారా తీసుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ మోటర్ ను అమర్చి ట్యాంకు నీటిని సరఫరా చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గచ్చు దగ్గర నీటితో బురద మయంగా ఉండడంతో విద్యుత్ తీగలు తగిలి ప్రమాదానికి గురి ఆయ్యే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు.

జిల్లా స్థాయి పోటీలకు క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : జగనన్న క్రీడా సంబరాలు కార్యక్రమంలో భాగంగా ఏపీ సీఎం స్పోర్ట్స్ ప్రైస్ మినీ టోర్నమెంట్ లో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో వాలీబాల్, క్రికెట్ మరియు కబడ్డీ ఎంపిక పోటీలు స్థానిక పాలసాగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానము లో నిర్వహించారు. ఈ ఎంపిక పోటీల్లో సుమారు 150 మంది క్రీడాకారులు మూడు క్రీడాంశములందు పాల్గొన్నారు. ఇందులో ఎంపికైన క్రీడాకారులు నంద్యాలలో జరిగే జిల్లా స్థాయి పోటీలలో ఆళ్లగడ్డ నియోజకవర్గం తరఫున పాల్గొనన్నున్నారు. ఎంపికైన క్రీడాకారులను స్థానిక శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి అభినందించారు. మండల విద్యాధికారి శోభా వివేకవతి, హెచ్ఎం ఆదిలక్ష్మి, నంద్యాల జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి పి.వి.రమణారెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త ఏ శ్రీనివాసరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు నరసింహ, దాదా పీర్, ఆశాజ్యోతి, దేవేంద్ర ప్రతాపుడు, బాబు, మనోహర్ బాబు, శ్రీధర్,శశికళ, సులోచన, నాగేంద్ర, రమణయ్య, నాగరాజు,ఓబన్న,సత్య బాబు,ఎస్సీ వసతి గృహ సంక్షేమ అధికారి ముల్లా ఖాదర్ హుస్సేన్ పాల్గొన్నారు.

చందలూరులో వ్యక్తి హత్య

విశాలాంధ్ర-రుద్రవరం : మండల పరిధిలోని చందలూరు గ్రామంలో వ్యక్తిని హత్య చేసి న సంఘటన మంగళవారం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు చందలూరు గ్రామానికి చెందిన పెద్ద సంజన్న 64 సంవత్సరాలు గ్రామానికి సమీపంలో పది ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని జొన్న పంటను సాగు చేస్తున్నాడన్నారు. జొన్న పంటను చూసేందుకు మంగళవారం పెద్ద సంజన్న తన పొలం దగ్గరకు వెళ్లాడన్నారు. ఇది గుర్తించిన అదే గ్రామానికి చెందిన రామ పుల్లయ్య అనే వ్యక్తి మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి పెద్ద సంజన్న పొలం దగ్గరే కాపు కాచి పెద్ద సంజన్న పొలం దగ్గరకు రాగానే అక్కడే ఉన్న పంట కాలువలో కిందపడేసి కాళ్లతో చేతులతో కొట్టి గొంతు నులిమి కాలువలోని బురదలో కూరుకు పోయేలా తొక్కు తున్న సమయంలో అటుగా వస్తున్న కొందరిని చూచి అక్కడి నుండి పారిపోయారన్నారు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు అక్కడికి వెళ్లి కాలువలో కూరుకుపోయిన పెద్ద సంజన్నను తీసుకుని చికిత్స నిమిత్తం ఆటోలో వేసుకొని ఊరు దాటేలోపే మృతి చెందాడన్నారు. విషయం తెలుసుకున్న సీఐ చంద్ర బాబు నాయుడు,రుద్రవరం ఎస్సై నిరంజన్ రెడ్డిలు సిబ్బందితో హుటాహుటిన చందలూరు గ్రామంలో హత్య గావింపబడ్డ ప్రాంతాన్ని చేరుకొని హత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విషయంపై సీఐ చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ చందలూరు గ్రామానికి చెందిన పెద్ద సంజన్నను అదే గ్రామానికి చెందిన రాంపుల్లయ్య అనే వ్యక్తి తో పాటు మరికొందరు కలిసి హత్య చేశారన్నారు. గతంలో ఒక కేసు విషయంపై వీరికి మనస్పర్థలు ఉండటమే హత్యకు కారణమై ఉండొచ్చు అన్నారు. రాం పుల్లయ్య అనే వ్యక్తి చందలూరు గ్రామాన్ని విడిచి మహానందిలో గత నాలుగు సంవత్సరాల నుండి అక్కడే నివసిస్తున్నాడన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-ప్యాపిలి : వైయస్సార్ పార్టీ అధికారంలోకి రాగానే పేదలను దృష్టిలో ఉంచుకొని అనేక ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి దక్కిందని జెడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ రెడ్డి, ఎంపీపీ గోకుల లక్ష్మి, వ్యవసాయ మార్కెట్ సలహా అధ్యక్షుడు మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.మంగళవారం మెట్టుపల్లి గ్రామంలో గడపగడప కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలో మండల అధికారులు,నాయకులు,గడపగడపకు వెళ్లి గ్రామంలో సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. మండల అధికారులు,వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సినీనటుడు కృష్ణ మృతికి సిపిఐ నివాళి

విశాలాంధ్ర-డోన్ : తెలుగు చలనచిత్ర పరిశ్రమ ప్రఖ్యాత నటుడు సూపర్ స్టార్ మృతి కి డోన్ సీపీఐ ఆధ్వర్యంలో నక్కి రామన్న భవన్ లో మంగళవారం కృష్ణ చిత్ర పటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగ నాయుడు పులా మాల వేసి నివాళులర్పించారు.ఆయన మాట్లాడుతూ తొలి ప్రఖ్యాత నటులు ఎన్.టి.ఆర్,ఎ ఎన్ ఆర్ తర్వాత శోభన్ బాబు,కృష్ణ ఒకే సారి వచ్చి సినిమా పరిశ్రమలో గొప్ప నటులుగా ఎదిగారన్నారు. తొలి దశలో ప్రజానాట్యమండలి కళాకారునిగాపనిచేశారని,స్వాతంత్ర్య పోరాటంలో సాయుధ పోరాట మార్గాన్ని ఎంచుకొన్న మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు సినిమా తీసి పాత్ర పోషించిన కృష్ణ ఆ తర్వాత తిరుగు లేని నటునిగా ఎదిగి సినిమా రంగంలో నూతన సాంకేతిక పద్ధతులను చొప్పించి కొత్త వరవడిని ప్రవేశపెట్టిన ఘనత కృష్ణకే దక్కిందన్నారు.సామాజిక,మార్పుకోసం ప్రజల ను చైతన్య పరిచే అనేక సినిమాలు స్వయంగా నిర్మించి నటించారని వెల్లడించారు.ఆయన మరణం చలన చిత్ర పరిశ్రమకు తీరని లోటని,ఆయన మృతికి సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిజేస్తున్నామన్నారు. సీపీఐ మండల కార్యదర్శి ఎస్.పులి శేఖర్,జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సుంకయ్య, రాధాకృష్ణ, మోట రాముడు,సుగుణమ్మ, సీపీఐ పట్టణ కార్యదర్శి బి.నారాయణ పాల్గొన్నారు.

ఏపీకి మూడు రాజధానులు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆదేశాల మేరకు మండల, పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులకు,ప్రజలకు మూడు రాజధానులకు మద్దతుగా బుధవారం పట్టణంలో గౌడ్ సెంటర్ లో మానవహారం ఏర్పాటు చేయడం జరుగుతుందని శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్పా భువనే శ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి మున్సిపల్ కౌన్సిలర్లు,ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, సర్పంచ్లు, మండల అధ్యక్షులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాలు,పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం సమన్వయకర్త శిల్పా భువనే శ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి మున్సిపల్ కౌన్సిలర్లు,ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, సర్పంచ్లు, మండల అధ్యక్షులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాలు,పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఆలగనురు రిజర్వాయర్ కట్ట కుంగిన మరమ్మత్తు చేయించని వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-గడివేముల : అలగనూరు రిజర్వాయర్ కుంగిన కట్టని మరమ్మత్తు చేపించలేని దినమైన స్థితిలో వైసీపీ ప్రభుత్వం ఉందని పాణ్యం మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఏద్దేవా చేశారు. గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ తాగునీటి సాగునీటి ప్రాజెక్టులపై వైసీపీ ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తుందని ఆమె ఆరోపించరు. వైసిపి ప్రభుత్వం వచ్చాక అలగనూరు ప్రాజెక్టు కట్ట కుంగిన ప్రాంతంలో మూడు సంవత్సరాలైనా ఎటువంటి మరమ్మత్తు పనులు చేపట్టే లేదని రైతు ప్రభుత్వం అంటూ రైతులకు జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తున్నారన్నారు.జీవో ఇచ్చి నిధులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆయకట్టుకు వేసవిలో కడపకు తాగునీరు అందించే ఈ ప్రాజెక్టు వైసిపి పాలకుల నిర్లక్ష్యంతో అటకెక్కిందన్నారు. నాలుగు గ్రామాలకు అలగనూరు వాటర్ స్కీమ్ అంటూ కొర్రపోలురు వద్ద రెండు కోట్ల ఖర్చుతో నిర్మించిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నాసిరకం పైపులు వాడకంతో గ్రామాలకు పూర్తిగా నీరు అందకుండా పోయిందని, తాగు సాగు నీటి ప్రాజెక్టులను నిధులు లేవంటూ పథకాలను అటకెక్కించారని మండిపడ్డారు.కనీసం చిన్నపాటి నిధులు తో ప్రజలకు తాగునీరు,సాగునీరు అందించే ప్రాజెక్టులు చేయాలని స్థితిలో వైకాపా ప్రభుత్వం ఉందని



సంక్షేమ పథకాలు అంటూ బటన్ రెడ్డి డబ్బా కొట్టుకుంటున్నారని, రోడ్లు గోతులు పడ్డ సంక్షేమ పథకాలు అంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారని ప్రజలు గమనిస్తున్నారని జగన్ రెడ్డి కి వాతలు పెట్టే సమయం త్వరలోనే వస్తుందని, జగన్మోహన్ రెడ్డి పాలన పూర్తిగా విఫలం అయిందని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ గడివేముల మండల టీడీపీ అధ్యక్షులు దేశం సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ వంగల శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ సీతారామిరెడ్డి,పంట రామచంద్ర రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

రుద్రాక్ష గుట్ట బాధితులకు న్యాయం చేయాలని మున్సిపల్ కౌన్సిలర్లకి సిపిఐ వినతి

విశాలాంధ్ర-డోన్ : రుద్రాక్ష గుట్ట బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం సీపీఐ నాయకులు సిపిఐ నాయకత్వం పట్టణంలో 31 కౌన్సిల్ మెంబర్స్ ను కోఆప్షన్ మెంబర్స్ ను కలిసి బాధితులకు న్యాయం చేయాలని కోరామని సిపిఐ డోన్ మండల కార్యదర్శి పట్టణ కార్యదర్శి ఎస్.పులి శేఖర్ బి.నారాయణలు తెలిపారు.డోన్ మున్సిపల్ చైర్ పర్సన్ రాజేష్ ....కి సిపిఐ మున్సిపల్ కౌన్సిలర్ వి సుంకయ్య వినతి పత్రం అందజేశారు.డోన్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరి కిషన్ సిపిఐ మండల కార్యదర్శి ఎస్ పులి శేఖర్ వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్ హుస్సేన్ కి సిపిఐ పట్టణ కార్యదర్శి బి నారాయణ వినతిపత్రం అందజేశారు. 2వవార్డు కౌన్సిలర్ బత్తిని శివలక్ష్మి ని సీపీఐ పట్టణ కార్యదర్శి బి.నారాయణ,3,4,వార్డ్ కౌన్సిలర్స్‌లిపూజారి వెంకటేశ్వరమ్మ, బద్దల సుబ్బలక్ష్మి ని కే ప్రభాకర్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు హమాలీ యూనియన్ కార్యదర్శి భాస్కర్లు కలిశారు.5,6 వ వార్డు కౌన్సిలర్ పద్మవతమ్మ వేణుగోపాల్ ని సిపిఐ మండల కార్యదర్శి పులి శేఖర్ సిపిఐ పట్టణ నాయకులు చంద్రశేఖర్,8,9వ వార్డు కౌన్సిలర్లు దూదేకుల మౌలాబీ, ఫాతిమాభిని సిపిఐ జిల్లా సమితి సభ్యులు గౌండ భాషా ఏఐటీయూసీ అధ్యక్షులు పుల్లయ్యలు కలిసి వినతి పత్రం అందజేశారు.10,12వ వార్డు కౌన్సిలర్లు బుర్రు రమాదేవి, వి స్వర్ణలతకు మహిళా సమాఖ్య నాయకురాలు జులేక రామ్మోహన్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.13వ వార్డు కౌన్సిలర్ దినేష్ గౌడ్ కి మహిళా సమైక్య నాయకురాలు ఆర్. సుగుణమ్మ మాలతి కలిసి వినతి పత్రం అందజేశారు. 14 వ వార్డు కౌన్సిలర్ టి లక్ష్మి గారిని భర్త చిన్న కేశవ గౌడ్ ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు కలసి వినతిపత్రం అందజేశారు. 15వ వార్డు కౌన్సిలర్ జి సుకన్యని చిగురుమాన్ పేట శాఖ సిపిఐ కార్యదర్శి జి అబ్బాసు కలిసి వినతిపత్రం అందజేశారు.17వ వార్డు కౌన్సిలర్ నాగేంద్ర ప్రసాద్ ని ఆటో వర్కర్స్ యూనియన్ నాయకుల అన్వర్ హుస్సేన్, వెంకటేష్ గౌడ్ కలిసి వినతిపత్రం అందజేశారు.18 వ వార్డు కౌన్సిలర్ వి మల్లికార్జున్ రెడ్డి,ని సిపిఐ పట్టణ కార్యదర్శి నారాయణ వినతి పత్రం అందజేశారు. 19వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ షేక్ ఇంతియాజ్ ని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రణత్ యాదవ్ ,మహేష్ కలిసి వినతిపత్రం అందజేశారు. 20వ వార్డు కౌన్సిలర్ బోయ కళావతిని మహిళా సమైక్య జిల్లా నాయకురాలు లక్ష్మి దేవమ్మ కలిసి వినతిపత్రం అందజేశారు.21వ వార్డు కౌన్సిలర్ శాదిక్ అహమ్మద్ కున సిపిఐ మండల సహాయ కార్యదర్శి హుస్సేన్ పీరా,ముల్ల బాషా వినతిపత్రం అందజేశారు. 22వ వార్డు కౌన్సిలర్ కే. శరత్ బాబుకు సిపిఐ జిల్లా సమితి సభ్యులు పి వెంకటేష్ కలిసి వినతిపత్రం అందజేశారు. 23వ వార్డు కౌన్సిలర్ టి మహేష్ రెడ్డికు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాధాకృష్ణ కలిసి వినతిపత్రం అందజేశారు. 24 వార్డు కౌన్సిలర్ బోయ సుమలత ను ఏఐసి రాష్ట్ర నాయకులు రామ్మోహన్ ,శ్రీరాంనగర్ సిపిఐ శాఖ కార్యదర్శి బాల మద్దయ్య కలిసి వినతిపత్రం అందజేశారు. 25, 26, 27, 28 వ వార్డు కౌన్సిలర్ఉమామహేశ్వరమ్మ,, రత్నమ్మ, వెంకట్రాముడు, యు. సుంకన్న, గార్లను కలసి గిరిజన జిల్లా కార్యదర్శి మోట రాముడు కలిసి అందజేశారు.29వ వార్డు కౌన్సిలర్ ఎంలి విమలకు ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సూర్యప్రతాప్ దివాకర్ లాజర్ కలిసి వినతిపత్రం అందజేశారు.30 వ వార్డు కౌన్సిలర్ బోయ రమణకు సిపిఐ మండల సహాయ కార్యదర్శి వి వరదరాజు వినతిపత్రం అందజేశారు.31 వ వార్డు కౌన్సిలర్ సి మీనాక్షమ్మ కు ఏఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రామ్మోహన్ కలిసి వినతిపత్రం అందజేశారు.32వ వార్డు కౌన్సిలర్ దారా హరినాథ్ రెడ్డి కి ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు ఓబులాపురం నారాయణ వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ కోఆప్షన్ మెంబర్స్ వైయస్సార్ రఫీ కుమ్మరి రాజుకు ఏఐవైఎఫ్ నాయకులు విజయ్ కలిసి వినతిపత్రం అందజేసినట్లు సిపిఐ మండల పట్టణ కార్యదర్శి తెలిపారు.

పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు చర్యలు

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణానికి సంబంధించి పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు పదివేల టిడ్కోఅపార్ట్మెంట్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా పేదలకు నివాసయోగ్యంగా ఉండేందుకు అన్ని సౌకర్యాలను కల్పించేందుకు పనులను చేపడుతున్నారు. మంగళవారం నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి టిడ్కో అపార్ట్మెంట్లను చేపడుతున్న పనులను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడ్కో అపార్ట్మెంట్లను పేదలకు కేవలం ఒక్క రూపాయికే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు.అయితే ఆ అపార్ట్మెంట్లలో నివాసయోగ్యంగా ఉండేందుకు అన్ని సౌకర్యాలు కల్పించే ఏర్పాట్లు చేస్తున్నామని, పనులు పూర్తయిన తర్వాత పేద ప్రజలకు అపార్ట్మెంట్లను అప్పగించే కార్యక్రమాన్ని చేపడతామన్నారు. ప్రస్తుతానికి 1300 ఇళ్లను సిద్ధం చేశామని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు

మాయమాటలు చెబుతూ వారు చేసినా హడావుడి అంతా ఇంతా కాదని, వారి గ్రాఫిక్ లు, బొమ్మలను చూపించి ప్రజలను మోసం చేశారన్నారు. గృహనిర్మాణ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ చేతులమీదుగా పేదలకు ఇళ్లను అప్పజెప్పే బృహత్తర కార్యక్రమాన్ని త్వరలో చేపడతామన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాబునిసా, కౌన్సిలర్ కలాం భాష, కోఆప్షన్ సభ్యులు సలముల్లా, వైసిపి నాయకులు టీవీ రమణ, మాజీ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, దండే సుధాకర్, భాస్కర్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబు రాజీనామ చేయాలి

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్ర ప్రభుత్వం ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడంపై స్పందించని ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబు,మంత్రి రాజన్న దొర , ఎస్టీ ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలని నం ద్యాల 20వ వార్డు వైసీపీ కౌన్సిలర్,జిల్లా గిరిజన సంఘం అధ్యక్షుడు మానిపాటి మురళి డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ ను, జీవో నెంబర్ 52 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నంద్యాల ఎమ్.ఆర్.ఓ ఆఫీస్ ఎదుట మానిపాటి మురళి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ ఆమరణ నిరాహార దీక్షకు జిల్లాలోని గిరిజన సంఘాలు మద్దతు తెలిపాయి.మానిపాటి మురళి మాట్లాడుతూ ప్రభుత్వం జారీచేసిన జీఓ నెంబర్ 52ను, ఎకసభ్య కమీషన్ ను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. మంత్రి రాజన్న దొర,ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవి బాబు, ఎస్టీ ఎమ్మెల్యేలు ఇంతవరకు స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా వీరు స్పందించి జీఓ నెంబర్ 52, ఎకసభ్య కమీషన్ లకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకునే వరకు ఆమరణ నిరాహార దీక్ష కొనసాగిస్తానని తెలిపారు.ఈ దీక్షలో రాష్ట్ర దళిత గిరిజన ఉపాధ్యక్షుడు మాట రమణారావు,నాగసారి సుంకన్న, నాసారి సుబ్బయ్య,ఉయ్యాలా బోడి, టి.ఎస్.ఎఫ్. అధ్యక్షుడు చంద్రప్ప,నాగార్జున, రామచంద్రుడు,పెనుగొండరామకృష్ణ,వై.సుంకన్న ఎం.వెంకటరా ముడు,ఎస్.బా లకృష్ణ,దళితగిరిజన సమాఖ్య అధ్యక్షుడు మధు,కంప జయరాముడు,పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన

విశాలాంధ్ర-బనగానపల్లె : విద్యార్థిని అభినందించిన బీసీ దంపతులు. మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ రెడ్డి నివాసంలో పట్టణానికి చెందిన అత్తార్ సాజిత్ హుస్సేన్ కుమార్తె షబినా ఆచార్య ఎన్.జి.రంగా అగ్రికల్చరల్ యూనివర్శిటీ నంద్యాల లోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం వారు ఎఐసిఆర్పి నిర్వహించినో యువర్ మిల్లెట్స్ పెయింటింగ్ కాంపిటీషన్‌లో చురుగ్గా పాల్గొని అత్యుత్తమ ప్రదర్శనను కనబరిచినందున మాజీ ఎమ్మెల్యే బి.సి జనార్ధన్ రెడ్డి వారి సతీమణి బి.సి ఇందిరా రెడ్డి అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ మైనారిటీ ప్రధాన కార్యదర్శి అత్తార్ జహీద్ హుస్సేన్, కైప రఘునాథ్ రెడ్డి గారు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర-బనగానపల్లె : బనగానపల్లె మండలం పలుకూరు సచివాలయ పరిధిలో గల పలుకూరు మెట్ట నుంచి రామకృష్ణాపురం గ్రామం వరకు 1 కోటి 60 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన తారు రోడ్డును మరియు పలుకూరు గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును బనగానపల్లె నియోజకవర్గం శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు.వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి, ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ శనివారపు వెంకట్రామిరెడ్డి,ప్రముఖ మైన్స్ వ్యాపార వేత్త శనివారపు దస్తగిరి రెడ్డి,బనగానపల్లె మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ గుండం నాగేశ్వర్ రెడ్డి,మండల అధికారులు,సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న నవరత్నాలు ప్రతి ఇంటా సంతోషాలు

విశాలాంధ్ర - శిరివెళ్ల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న నవరత్నాలు అనే పథకాల వల్ల ప్రతి ఇంట సంతోషం వెల్లి విరుస్తున్నదని ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు.మండల పరిధిలోని గంగవరం గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని శిరివెళ్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నాయక్ మహమ్మద్ వసీం మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం రెండవ రోజు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల మత పార్టీలకతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్న ఘనత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దేనని సూచించారు .ఏ పార్టీ అయినా ఏ వర్గమైన అర్హత ఉంటే చాలు జగనన్న నవరత్నాలు ఆ కుటుంబానికి వరంగా మారుతున్నాయన్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను 100% అమలుపరిచిన ఏకైక ముఖ్యమంత్రి ఈ దేశంలో ఎవరైనా ఉన్నారు అని అంటే అది ఒక వైయస్ జగన్మోహన్ రెడ్డి గారెనని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచులు ఎంపీటీసీలు సచివాలయ సిబ్బంది వార్డు వాలంటరీలు పాల్గొన్నారు.

జాతీయస్థాయి లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - నంద్యాల : గుంటూరు నగరం నంబూరు నందు ప్రపంచ తెలుగు బాలల పండుగ వివిఐటి బాలోత్సవ్ 2022 పోటీల నందు సాంస్కృతిక, సాంస్కృతికేతర అంశాల నందు నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీ నందుగల శ్రీ గురు రాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయిలో ఏకంగా 36బహుమతులు సాధించారని పాఠశాల చైర్మన్ డాక్టర్ పి.దస్తగిరిరెడ్డి తెలిపారు. ప్రపంచ తెలుగు బాలల పండగ బాలోత్సవ నందు జాతీయ స్థాయిలో 650 పాఠశాలల నుండి 13,000 మంది విద్యార్థులు వివిధ రకాల అంశాల యందు పాల్గొనగా రాయలసీమలో మా పాఠశాల విద్యార్థులు అత్యధిక బహుమతి సాధించారన్నారు. ఈ పోటీలందు లఘు చలనచిత్ర విశ్లేషణ సీనియర్ విభాగంలో నవీన్ ప్రథమ స్థానం, మదన్ మోహన్ ద్వితీయ స్థానం, జూనియర్ విభాగంలో హర్షిత స్పెషల్ జ్యూరీ ఇలా వివిధ రకాల విభాగాలలో బహుమతులు సాధించారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయి పోటీల్లో విద్యార్థుల చక్కని శిక్షణ అందించిన ఉపాధ్యాయ బృందాన్ని డైరెక్టర్ పి.షేక్షావలి రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

వాహనాల వేలంలో ఏడు లక్షల 90000 ఆదాయం

విశాలాంధ్ర-అవుకు : అవుకు పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను మంగళవారము అవుకు పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాలను వేలం వేయడం జరిగింది. ఈ వాహనాల వేలంలో డోన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి బనగానపల్లె సెబ్ సిఐ సుభాషిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ వాహనాల వేలాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో 67 మంది పాల్గొని ఒక జీపు, ఒక ఆటో, 57 మోటర్ సైకిల్ వాహనాలల్లో వేలం పాడుకొని దక్కించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ వేలం పాటలో 7,90,000 ప్రభుత్వానికి ఆదాయం చేకూరిందని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని అటువంటి వారిపై ఎల్లవేళలా నిఘా ఉంటాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవుకు ఎస్సై జగదీశ్వర్ రెడ్డి బనగానపల్లె ఎస్సై శంకర్ నాయక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

చెత్త పై ప్రజలు అవగాహన కల్పించుకోవాలి

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: పట్టణ ప్రజలు తడి చెత్త పొడి చెత్త సేకరణలో మున్సిపల్ అధికారులు అందజేసిన చెత్త డబ్బాలలో వేరువేరుగా చెత్త వెయ్యాలని ఆత్మకూరు మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎంఏ రషీద్ తెలిపారు .మంగళవారం పట్టణంలోని 13వ వార్డు పరిధిలో మున్సిపల్ కమిషనర్ పెనుకొండ శ్రీనివాసరావు తో కలిసి ప్రజలకు అవగాహన కల్పించి చెత్త డబ్బాల్ని పంపిణీ చేశారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా సహకారంతో పట్టణ అభివృద్ధికి అన్ని విధాలుగా వైసీపీ ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ తీర్చిదిద్దడమే వైసీపీ లక్షమని అన్నారు. పట్టణ ప్రజలకు 24 వార్డుల పరిధిలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు ముందుంటారని వివరించారు.శానిటేషన్ ఇన్స్పెక్టర్ జీవన్ కుమార్ ఏ ఈ ఓబులేసు సచివాలయ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

దాయాదుల మధ్య గొడవ-ఇరువర్గాలపై కేసు నమోదు

విశాలాంధ్ర-చాగలమర్రి: మండలంలోని గొడిగనూరు గ్రామానికి చెందిన కుమార్ రాజా, జాన్సన్లు సోమవారం రాత్రి ఘర్షణకు పాల్పడిన ఘటనలో కుమార్రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జాన్సన్ పైకేసు నమోదు చేశారు. మంగళవారం ఉదయం జాన్సన్ భార్య వసంత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కుమార్రాజాపై కూడా కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన కుమార్ రాజా అన్న కుమారుడైన గిరి ఊరినుంచి రావడంతో సోమవారం రాత్రి భోజనానికి పిలిచారు. అదే విధంగా గిరికి దాయాదైన జాన్సన్ కూడా గిరిని భోజనానికి పిలిచాడు. భోజనానికి పిలుచుకున్న విషయంలో కుమార్ రాజా, జాన్సన్లు ఘర్షణకు పాల్పడ్డారు. ఈ ఘర్షణలో కుమార్ రాజా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.జాన్సన్ భార్య వసంత ఫిర్యాదును పోలీసులు పట్టించుకోలేదని స్టేషన్ వద్దకు వచ్చి జాన్సన్ క్రిమిసంహారక మందు సేవించారు. వెంటనే అతడిని కేరళ ఆసుపత్రికి తరలించారు. దీంతో పోలీసులు వసంత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కుమార్ రాజాపై కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ గ్రామీణ సీఐ రాజశేఖర్రెడ్డి కేరళ ఆసుపత్రికి చేరుకుని బాధిత వ్యక్తిని విచారించారు. గ్రామంలో పర్యటించి విచారణను చేపట్టారు.

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, బుధవారం 16, నవంబర్ 2022

ధర లేక టమోటా పారబోత

విశాలాంధ్ర-పత్తికొండ: రైతులు పండించిన టమోటా పంటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో మంగళవారం మార్కెట్ కు తీసుకువచ్చిన టమోటాలను రైతులు నేలపై పారబోశారు. ఆరు కాలం కష్టపడి ఎకరాకు 30 వేల నుండి 40 వేల వరకు పెట్టుబడులు పెట్టి పంటను పండించి మార్కెట్ కి తీసుకువస్తే ధర అమాంతం పడిపోయిందని కిలో కనీసం 20 పైసలు కూడా పడడం లేదని, కనీసం పంట కోత కూలి, రవాణా ఖర్చులు కూడా రావడంలేదని రైతులు వాపోయారు. మార్కెట్ కు తీసుకొచ్చిన టమోటాలను చేసేదేమీ లేక నేలపై పారబోసి వెళ్లిపోయారు.

నకిలీ విత్తనాలు విక్రయదారులపై అరెస్టు చేయాలి

విశాలాంధ్ర - కర్నూలు : ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 32 కంపెనీలు నకిలీ విత్తనాలు అమ్మారని దీని వలన రైతులు తీవ్రంగా నష్టపోయారని నకిలీ విత్తనాలు విక్రయించిన వారిని అరెస్టు చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.జగన్నాథం ,సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, కర్నూలు జిల్లా ఎస్పీ సిద్దార్థకౌశల్‌కు మంగళవారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్,జూలై నెలలలో జిల్లాలో పత్తి పంటను రైతులు పెద్దఎత్తున సాగు చేశారని తెలిపారు. రైతుల నుండి పత్తి విత్తనాల డిమాండ్ ను అవకాశంగా చేసుకొని నాణ్యతలేని మరియు ప్యూరిటీ,జెనెటిక్,డీఎన్ఏ సరిగా లేని పత్తి విత్తనాలను మార్కెట్‌లోకి తీసుకువస్తున్నారని ఆరోపించారు. నూజివీడు,అంకుర్ లాంటి దేశీయ కంపెనీలు, బహుళ జాతికంపెనీలు 31 కంపెనీలు నకిలీ విత్తనాల వ్యాపారం బహిరంగంగా చేస్తున్నారని తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలోని బళ్ళారి,సిరిగుప్ప, హైదరాబాద్ కేంద్రంగా పత్తి విత్తనాలు ఉత్పత్తి చేసి నిగనిగలాడే రంగుల కవర్లలో ప్యాక్ చేసి మార్కెట్లో విడుదల చేస్తున్నారన్నారు. అధిక దిగుబడి వస్తుందని రైతులను నమ్మించి,రైతులు బ్యాంకులలో క్రాప్ లోన్ తీసుకొని సాగు చేశారని తెలిపారు. రైతులు వేసిన పంట ఏపుగా పెరగడమే కాని కాయరాక ,పంట రాక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇంత జరుగుతున్న వ్యవసాయ అధికారులు,ఆర్బికే కేంద్రాలలో ఉండే వారు , గ్రామ సచివాలయంలో ఉండే వ్యవసాయ కార్యకర్తలు పంట పొలాలను పరిశీలించలేదన్నారు. తక్షణమే ఈ 31 కంపెనీల వారిని,విత్తనాలు అమ్మిన షాపు యజమానులను అరెస్టు చేసి కేసులు నమోదు చేయాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి సి.మహేష్, నగర నాయకులు బీసన్న తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఆస్పరి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని టిడిపి మండల కన్వీనర్ పరమారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం పత్తికొండలో నిర్వహించే బాదుడే బాదుడు కార్యక్రమానికి చంద్రబాబు హాజరవుతున్నారన్నారు. అనంతరం ఆస్పరి మీదుగా ఆదోనికి వెళుతున్నట్లు ఆయన తెలిపారు. కావున పెద్ద సంఖ్యలో ప్రజలు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగపు రాష్ట్ర కార్యదర్శి ముత్యాల రెడ్డి, మాజీ డైరెక్టర్లు కృష్ణ యాదవ్, సుదర్శనం, ఎస్ తిమ్మన్న, సర్పంచ్ అంజినయ్య, ఎంపీటీసీ రహీంతుల్లా, మహేష్, రాజ్ కుమార్, నాగేంద్ర పాల్గొన్నారు.

దేవనకొండ : బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా దేవనకొండకు విచ్చేయుచున్న మాజీ సిఎం చంద్రబాబు బాబు పర్యటన ను జయప్రదం చేయాలనీ మండల కన్వీనర్ విజయభాస్కర్ గౌడ్ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. .కావున ప్రతి గ్రామం నుండి టీడీపీ నాయకులు,కార్యకర్తలు మోటార్ సైకిల్ లతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రంగన్న,ఉచిరప్ప, మలకన్న, మల్లయ్య,రామారావు నాయడు,డీలర్ బండ్లయ్య, వీరిష్, వెంకటస్వామి గౌడ్,టౌన్ ప్రెసిడెంట్ మస్తాన్,మల్లికార్జున గౌడ్,గిడయ్య గౌడ్, రామదాసు గౌడ్,టీఎన్ఎస్ఎఫ్ పెద్దయ్య, నాగేష్ ,రాముడు, పాల్గొన్నారు.

13వ వార్డులో నూతన డ్రైనేజీ నిర్మించాలి

విశాలాంధ్ర ఎమ్మిగనూరు : పట్టణంలోని 13వ వార్డు నందు పాడైపోయిన డ్రైనేజ్ స్థానంలో నూతన డ్రైనేజీ నిర్మించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న, పట్టణ సహాయ కార్యదర్శులు సమీయుల్లా, బాలరాజు తెలిపారు. అనంతరం 13వ వార్డులో సమస్యలపై సిపిఐ పరిశీలన చేపడం జరిగిందని, ఇక్కడున్న స్థానిక ప్రజలు డ్రైనేజ్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్పటికీ అవార్డు కౌన్సిలర్ కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదని, నూతనంగా బాధితులు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ కూడా ఆ వైపు చూడకపోవడం బాధాకర విషయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు భాస్కర్ యాదవ్, సత్తెన్న, రామాంజనేయులు,భాష, మరియు వాడు ప్రజలు భాను, రసూల్ బి, మహబూబ్, వలి, ఇర్ఫాన్, గౌస్, ఆరిఫ్ ,మహమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.

వైఎస్సార్ విగ్రహానికి ఏర్పాట్లు

విశాలాంధ్ర-కృష్ణగిరి : దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఏర్పాట్లు జరుగుతున్నట్లు మండల అధ్యక్షులు వెంకటరామ్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో విగ్రహావిష్కరణకు జరుగుతున్న పనుల ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన మహానుభావుడు దివంగత నేత రాజశేఖర్ రెడ్డి అని ఆయన కొనియాడారు. పేదల పక్షాన నిలబడి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తిని ఆయన అన్నారు. ఈయన వెంట ఎంపీడీవో మోహన్ కుమార్, క్రిష్ణగిరి సింగిల్ విండో అధ్యక్షుడు బ్రహ్మానంద రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ మాధవరావు, రామకృష్ణాపురం సుభాష్, జయరాం రెడ్డి, జింకల చిన్నన్న, నారాయణ ఉన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర-మద్దికెర: జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఏపీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడు కే వీరశేఖర్ అన్నారు. మంగళవారం మద్దికెరలోని డిపి ఏపీ కమ్యూనిటీ హాల్ నందు ఏపీయూడబ్ల్యూజే సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజేష్ గౌడ్,ఇర్ఫాన్ మాట్లాడుతూ నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వానికి తెలియజేస్తూ ఏపీడబ్ల్యూజే ముందుకు వెళు తుందన్నారు.మండల స్థాయి నుండే జర్నలిస్టులను బలోపేతం చేసే దిశగా మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కే.వీరశేఖర్, ఉపాధ్యక్షులుగా సుల్తాన్,కార్యదర్శిగా రాంబాబు,కోశాధికారిగా చంద్రశేఖర్, సహాయ కార్యదర్శిగా విజయ్,కార్యవర్గ సభ్యులుగా శివ చరణ్,వెంకటేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వానికి వినిపించి పరిష్కరించే దిశగా ప్రయత్నాలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాలూకా సీనియర్ విలేకరులు చక్రాల రామాంజనేయులు,లక్ష్మీనారాయణ,మద్దికెర మండల విలేఖరులు పాల్గొన్నారు.

18న సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఈనెల 18న ఎంపీపీ శ్రీ విద్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రమణప్ప తెలిపారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈ సమావేశంలో తాగునీటి శాఖ, వ్యవసాయ శాఖ, జగనన్న గృహాల నిర్మాణ శాఖ, పశుసంవర్ధక శాఖ, విద్యా శాఖ, వైద్య శాఖ తదితర శాఖల పై సమీక్షా సమావేశం ఉంటుందని తెలిపారు. కావున జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీలు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచులు, ఎంపిటిసిలు, ఆయా శాఖల అధికారులు తమ తమ ప్రగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-ఆస్పరి : రైతుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా వైయస్సార్సీపి ప్రభుత్వం కృషి చేస్తుందని సింగిల్ విండో చైర్మన్ కట్టెల గోవర్ధన్ అన్నారు. మంగళవారం రామతీర్థం క్షేత్రం దగ్గర రూ.80 లక్షలతో నిర్మిస్తున్న రెండు మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్ గోదాముల నిర్మాణ పనులకు చైర్మన్ గోవర్ధన్, జిల్లా కేడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర, జెడ్పిటిసి దొరబాబు, వైకాపా కన్వీనర్ పెద్దయ్య, సీఈఓ అశోక్ నాయుడు చేతులు మీదుగా భూమి పూజ నిర్వహించారు. వారు మాట్లాడుతూ మండలంలో మల్టీపర్పస్ ఫెసిలిటీ సెంటర్‌లు ఆస్పరి, చిగళి గ్రామాలలో ఒక్కొక్కటి రూ.40 లక్షలు చొప్పున 500 మెట్రిక్ టన్నులు, చిన్నహోతూరు, జొహరాపురం గ్రామాలలో ఒక్కొక్కటి రూ.75 లక్షల చొప్పున వెయ్యి మెట్రిక్ టన్నుల నిర్మాణంతో గోదాములు మంజూరు అయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు శ్రీనివాసులు యాదవ్, కురువ రంగన్న, వైకాపా నాయకులు తిమ్మప్ప, ప్రకాష్, శ్రీరాములు, విజయ్ కుమార్, రామాంజనేయులు, వీరేంద్ర, సొసైటీ సిబ్బంది, సూపర్వైజర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

సినీనటుడు కృష్ణ మృతికి సంతాపం

విశాలాంధ్ర - కర్నూలు : సినీనటుడు కృష్ణ మృతికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు ఒక ప్రకటనలో సంతాపాన్ని తెలిపారు. తొలి ప్రఖ్యాత నటులు ఎన్. టి.ఆర్,ఎ ఎన్ ఆర్ తర్వాత శోభన్ బాబు,కృష్ణ ఒకే సారి వచ్చి సినిమా పరిశ్రమలో గొప్ప నటులుగా ఎదిగారని తెలిపారు. తొలి దశలో ప్రజానాట్యమండలి కళాకారునిగా పనిచేశారని, .స్వాతంత్ర్య పోరాటం లో సాయుధ పోరాట మార్గాన్ని ఎంచుకొన్న మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు సినిమా తీసి పాత్ర పోషించిన కృష్ణ ఆ తర్వాత తిరుగు లేని నటునిగా ఎదిగి సినిమా రంగంలో నూతన సాంకేతిక పద్ధతులను చొప్పించి కొత్త వరవడిని ప్రవేశపెట్టిన ఘనత కృష్ణకే దక్కిందన్నారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరితో విద్యా వ్యవస్థ సర్వనాశనం

ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సోమన్న,శ్రీరాములు గౌడ్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : దేశంలో,రాష్ట్రంలో విద్యారంగాన్ని అయోమయంగా తయారు చేసిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి సోమన్న, శ్రీరాములు గౌడ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు.మంగళవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో నగర నూతన కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ నూతన విద్యావిధానం పేరుతో పాఠశాలల విలీనాన్ని చేయడం వలన ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసే అవసరం ఉండదన్నారు. యూజీసీ నిధులు విడుదల చేయకుండా ఉండటం, యూనివర్సిటీ విద్యావ్యవస్థను ధ్వంసం చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగనన్న వసతి దీవెన, జగనన్న విద్య దీవెన, అమ్మఒడి, నాడు-నేడు,కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజుల దోపిడీ, విద్యార్థుల నిష్పత్తికి అనుగుణంగా ఉపాధ్యాయుల పోస్టుల భర్తీ ఇలా అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పేద విద్యార్థులకు చదువుకునేందుకు గాను విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మఒడి పథకాలను తీసుకువచ్చి వాటికి రకరకాల నిబంధనలు పెట్టి,రాష్ట్రంలో ఉన్న అందరు విద్యార్థులకు ప్రభుత్వ పథకాలు అందకుండా వాటిలో కూడా కోత కోసి రాష్ట్రంలో చదువుకుంటున్న విద్యార్థులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని గొప్పలు చెప్పుకునే పరిస్థితి దాపురించిందన్నారు. సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తామని చెప్పి వాటి కాంట్రాక్టు పనులను వైసీపీ నాయకులకు కాంట్రాక్టు పనులు అప్పచెప్పడంతో ఎక్కడా కూడా పనులు నాణ్యతగా లేవని వాటిలో కమీషన్ పేరుతో దోచుకుతింటున్నారని ఆరోపించారు. కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులను నియంత్రించేందుకు ఫీజుల నియంత్రణ చట్టం తీసుకువస్తానని చెప్పి దానికి తూట్లు పొడుస్తున్నారని, ఎక్కడా కూడా ఫీజులు తగ్గించిన పాపాన పోలేదని ఆయన వాపోయారు.విద్యార్థులు ఎంతమంది ఉంటే వారి నిష్పత్తి ప్రకారం ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేస్తామని,ప్రతి ఏటా డిఎస్సీ అని చెప్పి వాటి ఊసే ఎత్తడం లేదని స్పష్టం చేశారు.బకాయిలు చెల్లించకపోవడం వల్ల అనేక మంది స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రాష్ట్రం మొత్తం ఇంకా పూర్తి స్థాయిలో అందచేయలేదన్నారు.వీటన్నింటి సమస్యలపై ఎప్పటికప్పుడు విద్యార్థులను సమీకరించి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శరత్ కుమార్, మునిస్వామి, చంటి, అశోక్, మధు,శ్రీనివాసులు,బన్నీ,రోషన్, వినోద్ సోమేశ్వరి, గాయత్రీ, కోమలి లతో పాటు వివిధ కళాశాలల కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పై అనవసర ఆరోపణలు చేస్తే సహించం

విశాలాంధ్ర-సి.బెళగల్ : కోడుమూరు శాసనసభ్యులు జరదొడ్డి సుధాకర్ పై అనవసరమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని సి బెలగల్ జడ్పిటిసి గిరిజోను అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన సి.బెళగల్ లో జడ్పిటిసి గిరిజోను వైయస్సార్ పార్టీ వారితో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న ఎదురూరు గ్రామంలో దేవాలయ నిర్మాణం పేరుతో ఎమ్మెల్యే గొడవలు పెడుతున్నాడు అని తెలుగుదేశం పార్టీ నాయకులు సి.బెళగల మాజీ మండల కన్వీనర్ చిన్న తిమ్మప్ప అనటం వారి చేతకానితనానికి నిదర్శనమని ఎమ్మెల్యే సుధాకర్ గ్రామాలను అభివృద్ధి చేస్తాడే తప్ప గ్రామాల్లో గొడవలు సృష్టించడం తెలియదని ఎదురూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి గ్రామములోకి ఎమ్మెల్యే వెళ్ళినప్పుడు ఎదురూరు గ్రామ ప్రజలు మా ఊరిలో దేవాలయం లేదు అని ఎమ్మెల్యేని అడగటంతో ఆ ఊరి గ్రామస్తుల కోరిక మేరకు దేవాలయ నిర్మాణానికి సహకరిస్తున్నాడే తప్ప ఆ గ్రామంలో గొడవలు పెట్టాలనేటువంటి ఉద్దేశం కాదని అది తెలుసుకోకుండా అనవసరమైన నిరాధార ఆరోపణలు తెలుగుదేశం పార్టీ వారు మానుకోవాలని ఆయన అన్నారు. ఇప్పటివరకు కోడుమూరు నియోజకవర్గానికి ఏ ఎమ్మెల్యే చేయనటువంటి అభివృద్ధి ఎమ్మెల్యే సుధాకర్ చేస్తున్నాడని అందువలననే ఎమ్మెల్యే ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అది తెలుసుకొని తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడాలని అనవసరంగా ఎమ్మెల్యే పై అనవసర ఆరోపణలు చేస్తే వైయస్సార్ పార్టీ కార్యకర్తలు సహించరని ఆయన అన్నారు. జెడ్పిటిసి గిరిజోనుతో పాటు పోలకల్ నాగేష్, సుందర రాజు, గిడ్డయ్య, హరిచంద్ర, నాగరత్నం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-సి బెళగల్ : పుస్తక పఠనంతో విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అని విద్యాశాఖ అధికారి జ్యోతి అన్నారు. మంగళవారం 55వ గ్రంథాలయ వార్షికోత్సవాల్లో భాగంగా రెండవ రోజు విద్యార్థులు ర్యాలీగా గ్రంథా లయాన్ని సందర్శించారు. అనంతరం గ్రంథాలయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఎంఈఓ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విశ్రాంతంగా ఉన్న వారికి భక్తికి సంబంధించిన పుస్తకాలు మరియు పురాణాలు తదితర పుస్తకాలు గ్రంథాలయంలో ఉన్నాయన్నారు. ప్రాంతీయ, సాహిత్య, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలను అవగతం చేసు కునే వారికి జ్ఞానమే పుస్తకం అన్నారు.పోటీ పరీక్షలకు రీజనింగ్, కరెంట్ అఫైర్స్, స్పోకెన్ ఇంగ్లీష్, సైన్స్ అండ్ టెక్నాలజీ తదితర కాంపిటేటివ్ పుస్తకాలు కూడా గ్రంథాల యాల్లో ఉన్నాయని వాటిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు. గ్రంథా లయ అధికారి వెంకటరమణ, పాల్గొన్నారు.

మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి

విశాలాంధ్ర - హొళగుంద : హొళగుంద పంచాయతీలోని అయోధ్య నగర్‌లో మంగళవారం ఎంపీపీ నూర్జహాన్ తనయుడు మంచినీటి పైప్లైన్ నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. అయోధ్య నగర్ ప్రజలు మంచినీటి కోసం పడుతున్న సమస్యను ఎంపీపీ నూర్జాన్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే ప్రొక్లైన్ ద్వారా పైప్ లైన్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఎంపీపీ నూర్జహాన్ తనయుడు ఈసా మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం వారి సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధి చేపడుతున్నామని ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు . .అయోధ్యనగర్ లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండేదని మంచినీటి సమస్య తీరిందని అన్నారు. మంచినీటి పైపు నిర్మాణ పనులు ప్రారంభించడం పట్ల కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు కార్యక్రమంలో వైకాపా నాయకులు మల్లయ్య ,శంకరి ,వాలంటరీ నూర్ తదితరులు పాల్గొన్నారు.

20న కార్తీక వన మహోత్సవం

విశాలాంధ్ర-హొళగుంద : ఆలూరు బెల్లిగుండ ఆంజనేయస్వామి ఆలయంలో 20న మాదాసి మా దారి కురువ వనభోత్సవ కార్యక్రమం జరుగుతుందని మాదాసి మాదారి కురువ మాజీ రాష్ట్ర గౌరవాధ్యక్షులు రామ్మోహన్ హొళగుందా మండల కురువ సంఘం గౌరవాధ్యక్షులు కాళికా ప్రసాద్ తెలిపారుహొళగుందలో మంగళవారం కార్తీక వనమహోత్సవ కార్యక్రమాల కరపత్రాలను వారు విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్తీక వనమహోత్సవ కార్యక్రమానికి హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ రాష్ట్ర నాయకులు కురువ సంఘం నాయకులు పాల్గొంటారని అన్నారు మాదాసి మా దారి కురువ సంఘం నాయకులు సుధాకర్ మల్లయ్య సోమప్ప ఎస్కే గిరి రవి పంపా పాల్గొన్నారు

ఇంజనీరింగ్ విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : రాష్ట్రస్థాయి యోగా పోటీలలో జి.ప్లయ్య ఇంజనీరింగ్ కళాశాల తృతీయ సంవత్సరం బిటెక్ కంప్యూటర్ సైన్సు విద్యార్థిని లలనప్రియ ప్రతిభను కనపరిచి ప్రథమ బహుమతి దక్కించుకుంది. ఆ విద్యార్థిని కళాశాల చైర్మన్ జీవిఎం మోహన్ కుమార్, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావులు అభినందించారు.

నేటి నుంచి కుష్టు వ్యాధి పరీక్షలు

విశాలాంధ్ర-మద్దికెర: నేటి నుంచి డిసెంబర్ 5వరకు కుష్టు వ్యాధి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ వైద్యాధికారులు నాగేష్ తెలిపారు.మంగళవారం మద్దికెరలోని బోగప్ప బావి,పీర్ల చావడి,చాకలి వీధుల యందు ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా కాలనీలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లెప్రే అను మైక్రో బ్యాక్టీరియా వల్ల కుష్టు వ్యాధి వస్తుందన్నారు.శరీరంలో ఈ బ్యాక్టీరియా చేరడం వల్ల ఆ వ్యక్తి తుమ్మడం,దగ్గడం వల్ల ఇతరులకు ఈ వ్యాధి సంక్రమిస్తుంది అన్నారు.ఈ వ్యాధి సోకిన వారికి వ్యాధి లక్షణాలు ఐదు నుండి ఏడు సంవత్సరాలు పడుతుందన్నారు.అయితే ఈ వ్యాధి సోకిన వ్యక్తికి చర్మంపై స్పర్శ లేకుండా ఉండడంతో పాటు రాగి మచ్చలు ఏర్పడతాయని,అలాగే నరములు,కాళ్లు కండరాలు నొప్పులు కలిగి ఉండడంతో పాటు పాదాలు తిమ్మిర్లుగా ఉంటాయన్నారు. డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ దాస్ హెల్త్ ఎడ్యుకేటర్ అక్బర్ బాషా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు,పబ్లిక్ హెల్త్ నర్స్ సరస్వతి,సూపర్వైజర్ సూర్యనారాయణ,కృష్ణవేణి హెల్త్ ప్రొవైడర్ అంజలి,హెల్త్ అసిస్టెంట్ ప్రకాష్ రావు,ఎస్తేరు రాణి,లక్ష్మీదేవి,అంజలి ఆశాకార్యకర్తలు,వాలంటీర్స్ పాల్గొన్నారు.

మండల కేంద్రమైన మద్దికేర పరిధిలోని పెరవలి గ్రామంలో రోడ్డుకి అడ్డంగా కళ్ళకంప చెట్లు పెరగడంతో వాహనాలకు రాకుపోకులకు ఇబ్బందికరంగా మారింది ఇంతకుముందు అదే రోడ్డుకి రోడ్ యాక్సిడెంట్లు జరిగాయి రోడ్డుకి ఇరువైపు లో ఉన్న కంప చెట్లు నుంచి పోయే వాహనాలకు ఇబ్బందిగా మారుతుంది ఇప్పుడు కూడా నిమ్మకు నీరు ఎత్తినట్టు అధికారులు వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా అధికారులు రోజు పోతూ వస్తూ ఉన్నా కూడా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు **విశాలాంధ్ర-మదికెర రూరల్ :**

ఘనంగా 55వ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-వెల్దుర్తి : గ్రంథాలయంలో ఈరోజు 55వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయాధికారిని కవితా భాయి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిని కవితా బాయి మాట్లాడుతూ వెల్దుర్తి గ్రంథాలయంలో అనేక మంచి గ్రంథాలు, పుస్తకాలు, అనేక కాంపిటీషన్స్ ఎగ్జామ్స్‌కు సంబంధించిన స్టడీ మెటీరియల్, ఎంతో ఉందని ఇవన్నీ యువకులు ఉపయోగించుకొని తమ జీవితాలలో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్టుల సంఘానికి వెల్దుర్తి కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన సీనియర్ పాత్రికేయుడు అమీర్ భాషను గ్రంథాలయ కమిటీ తరఫున శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. గ్రంథాలయ అధికారిని కవిత భాయ్ వెల్దుర్తి గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సాయి ప్రసాద్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు ప్రకాష్ సింగ్ దీవన్ వలి ఖాదర్ బాషా మరియు వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

మార్చి 25 వరకు ఎల్ఎల్సీ కాల్వకు నీరు

విశాలాంధ్ర- హొళగుంద : తుంగభద్ర దిగువ కాలువకు మార్చ్ 25 వరకు రబి పంట కోసం నీరు వస్తాయని ఎల్.ఎల్.సి తుంగభద్ర కాలువ రైతు సంఘం అధ్యక్షుడు టి రాము ,గౌరవ అధ్యక్షులు గాలి వీరభద్ర గౌడ్ ,నాయకులు సింధవరం కృష్ణ ,గవి సిద్దప్ప ,రమేష్ ,రహమతుల్లా తెలిపారు. హొళగుంద ఆర్‌బీకే కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎల్ఎల్సీ తుంగభద్ర కాల్వ రైతు సంఘం అధ్యక్షుడు మాజీ టీబీ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ టి రాము మాట్లాడుతూ తుంగభద్ర డ్యామ్ లో 99 టీఎంసీల నీరు లభ్యంగా ఉండటం వల్ల రబీ పంటకు నీరు సరఫరా అవుతున్నాయని రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రబీ పంటలు పండించుకోవడానికి రైతుల ఇష్టమేనని అన్నారు. రైతులు ఇష్టపాకారంగా పంటలు పండించుకోవచ్చని అన్నారు. నీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.రభీ పంటలకు నీరు రావడం పట్ల రైతులకు తీపి కబురు అందిస్తున్నామని అన్నారు.అధిక వర్షాల వల్ల పత్తి మిరప వరి తదితర పంటలు దెబ్బతిని రైతులు ఆర్థికంగా నష్టపోయారని రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి సంబంధిత అధికారుల సమన్వయలోపం వల్ల రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు .అధికారులు రైతులకు కేవలం క్రాప్ ఇన్సూరెన్స్ మాత్రమే మంజూరు చేస్తామని ఇన్పుట్ సబ్సిడీ అందించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని వాపోయారు రైతులను అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలోని రైతులను ఆదుకోవాలంటూ జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయా సంచాలకులకు వినతి పత్రం సమర్పిస్తామని అన్నారు రైతుల ఐక్య పోరాటం వల్ల తుంగభద్ర దిగువ కాలువకు నీటి విడుదల జరిగిందని భవిష్యత్తులో రైతులు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం ముందుండాలని పిలుపునిచ్చారు విలేకరుల సమావేశంలో వెంకటేష్ అమ్రేష్ గౌడ బసవ మాబు రైతులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న మల్లేల ఆల్ఫ్రెడ్ రాజు

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు: పట్టణంలోని పోలీసు స్టేషన్ ఎదుట ఉన్న దర్గా వద్ద గత కొద్ది రోజులుగా గుర్తు తెలియని మానసిక మహిళ, ఆమెఒంటిపై సరైన బట్టలు లేక, వేళకు అన్నపానియాలు దొరక్క, రాత్రి వేళల్లో కనీసం కప్పుకునేందుకు దుప్పట్లు కూడా లేని దుస్థితిని కొన్ని రోజులుగా అక్కడి మార్గం గుండా రాకపోకలు సాగిస్తున్న మాచాని రామప్ప స్కూల్ ఎడ్మిషెస్ మేడం మల్లేశ్వరమ్మ , అమె కుమారులు గుర్తించి అ అనాథ మహిళ కు కొన్ని రోజులుగా బట్టలు, ఆహారం, దుప్ప ట్లు అంధించి వారి సహాయ దాతృ త్వం చాటుకున్నారు. అయితే ఇక్కడ ఈ మహిళ మానసిక వ్యాధి గ్రస్తురా లు కావడంతో ఈమెకు ఇచ్చి న దుస్తులు, దుప్పట్లు పోగొట్టుకోవడం జరిగింది.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

కర్నూలు జిల్లా, పత్తికొండ మండలం, పత్తికొండ గ్రామ కాపరస్తుడు గొడుగు వెంకటేష్ తండ్రి పేరు గొడుగు ఉరుకుందప్ప (లేట్) గారు కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ పత్తికొండ బ్రాంచ్ నుండి ఎల్ టి లోన్ నిమిత్తం దరఖాస్తు చేసుకున్నారు. అతను 2005 సంవత్సరం డాక్యుమెంట్ నెంబర్252/2005 క్రింద కనబరిచిన దాఖలా భూమిని రూ, లక్ష రూపాయలు ఇచ్చి పత్తికొండ గ్రామ కాపరస్తులు జీవేశ్వరి భర్త జయరాముడు గార్లతో కొనియున్నారు. సదరు ఒరిజినల్ పత్రం పత్తికొండ స్టేట్ బ్యాంకు దగ్గర పోగొట్టుకున్నది. సదరు పత్రం దొరికినచో మా బ్రాంచ్ లో 15 రోజులలోపు అందజేయవలసిందిగా కోరడమైనది.